ప్రజాశక్తి

బుధవారం 13 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరు సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు.. ప్రత్తిపాడులో పసిపాపతో సమ్మెకు వచ్చిన కార్యకర్త

సమ్మె ఆరంభం

- మూతబడ్డ అంగన్వాడీ కేంద్రాలు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో బహుముఖ రూపాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల నిరసనలు
- వివిధ పార్టీలు, సంఘాల మద్దతు

నరసరావుపేటలో

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మంగళవారం నుండి సమ్మె ప్రారంభమైంది. సమ్మెతో అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిగా మూతపడ్డాయి. గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరానికి గుంటూరు నగరంలోని కార్యకర్తలు, ఆయాలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆందోళన చేపట్టారు. సమ్మెకు సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, ఎపిఎన్‌జిఒ నాయకులు మూర్తి, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, సిఐటియు నాయకులు కె.శ్రీనివాస్, బి.ముత్యాలరావు తదితరులు సంఘీభావం తెలిపారు. పేద గర్భిణులు, శిశువులకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ చిన్నచూపు తగదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సమ్మెకు ఆయా సంఘాలు సంపూర్ణ ▶ 2లో

మలివిడత మార్పులపై ఉత్కంఠ!

ఈసారి పల్నాడు జిల్లాపై దృష్టి? - మద్దాలి గిరిధర్‌కు అధిష్టానం పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వైసిపి అధిష్టానం సూత్రప్రాయంగా ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలో ఏకంగా 8 మంది ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలకు జంబ్లింగ్ పద్ధతిలో మార్పులు చేశారు. ప్రస్తుతం గుంటూరు, బాపట్ల లోక్‌సభ స్థానాల పరిధిలో ఎక్కువ మందికి స్థాన చలనం కల్పించారు. పార్టీలో సీనియార్టితో సంబంధం లేకుండా కొత్తవారికి ఇన్‌ఛార్జిల రూపంలో అభ్యర్థులను ప్రకటించారని వైసిపి నేతల్లో ప్రచారమవుతోంది. ఈసారి మలివిడత జాబితాలో పల్నాడు జిల్లాకు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండనున్నారు.

సత్తెనపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి అంబటి స్థానంలో గుంటూరు జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు అవకాశం ఇస్తారనే ప్రచారం ఊపందుకుంది. పల్నాడు జిల్లాలో ఒక బిసి సామాజిక తరగతి వారికి అవకాశం కల్పించాలన్న లక్ష్యంతో గురజాల, నరసరావుపేట ఎమ్మెల్యేలలో స్థాన చలనం ఉంటుందనే ప్రచారం ఉంది. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌కు ఉమ్మడి జిల్లాలో ఏదో ఒక స్థానం నుంచి అవకాశం కల్పిస్తారని తెలిసింది. గిరిధర్ గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేస్తారని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి నెల రోజుల క్రితం ప్రకటించారు. దీంతో ఆయన ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఆకస్మికంగా మంత్రి విడదల రజనీకి పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించడంతో గిరిధర్ మనస్థాపానికి గురయ్యారు. ఆయన్ను బుధవారం తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయానికి రావాలని పిలుపువచ్చింది. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నర్సరావుపేటకు రావాలని ప్రయత్నిస్తున్నారు. నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా కొంతమంది నాయకులు ఇప్పటికే అసమ్మతి కుంపటి రాజేశారు. సత్తెనపల్లిలో మంత్రి అంబటికి స్థాన చలనం తప్పదనే ప్రచారం బలంగా ఉంది.

వివిధ ఏజన్సీల ద్వారా నిర్వహిస్తున్న సర్వేల ఆధారంగా మార్పులు చేస్తున్నారని వైసిపికి చెందిన సీనియర్ నాయకుడొకరు తెలిపారు. సామాజిక సమీకరణలను పరిగణలోకి తీసుకోవడం, వివాదాలకుఆస్కారం లేకుండా కొత్తవారిని ఎంపిక చేయాలన్న తలంపు కూడా ఉందని చెబుతున్నారు. ▶ 2లో

పల్నాటి వీరారాధన ఉత్సవాలు ప్రారంభం

- తొలిరోజు అరకొరగానే సందర్శకుల హాజరు
- తిరునాళ్లపై కరువు, తుపాను ప్రభావం

ప్రజాశక్తి-ప్రతినిధి కారంపూడి

చారిత్రక ప్రసిద్ధిగాంచిన కొన్ని దశాబ్దాలుగా ప్రతిఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పల్నాటి వీరారాధన ఉత్సవాలు మండల కేంద్రమైన కారంపూడిలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటి రోజైన రాచగావుతో ఉత్సవాలు మొదలయ్యాయి. మొదటిరోజు వీరాచారవంతులు వారి పూర్వీకులు ఉపయోగించిన ఆయుధాలతో నిధి (వీరాచార పీఠం) మీదకు చేరుకున్నారు. ఆయుధాలను జీవనది అయిన నాగులేరులో స్నానమాచరింపజేసి ఊరేగించారు. అనంతరం వీర్ల దేవాలయానికి చేర్చారు. అనంతరం రాత్రి వేళలో వీరాచారవంతులు బుర్రకథ రూపంలో సందర్శకులకు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన బుధవారం 'రాయభారం' ఘట్టం ఉత్సవాలు నిర్వహించనున్నారు.

ఇదిలా ఉండగా తిరుణాళ్ల మహోత్సవాలనికి అనేక ప్రాంతాల నుండి వేలాదిగా వచ్చే సందర్శకుల కోసం ▶ 2లో

నేతలు కాదు.. విధానాలు మారాలి..

- రాజధానికి ధ్వంసంతోపాటు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు
- రూ.1250 కోట్లు ఇచ్చామని చెప్పినా విడుదల చేసింది రూ.138 కోట్లే
- ప్రభుత్వానికి పట్టని పేదల ఇళ్ల పట్టాల జారీ
- ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి - మంగళగిరి

మారాల్సింది నేతలు కాదని, ప్రభుత్వాల విధానాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు చిత్రపటానికి బాబూరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ కార్పొరేషన్ ▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

వరి పంటను పరిశీలిస్తున్న జేసీ రాజకుమారి, ఇతర అధికారులు

ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుంది : జెసి

ప్రజాశక్తి-గుంటూరు

మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. పంట నష్టం అచనాలను ప్రభుత్వాధికారులు చేపట్టిన నేపథ్యంలో వట్టిచెరుకూరు మండలంలో జెసి రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ డిప్యూటీ డైరక్టర్ రవీందర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జి.లక్ష్మీ, ఆర్డీవో శ్రీకర్ మంగళవారం పరిశీలించారు. అనంతవరప్పాడు, లేమల్లేపాడు, కాట్రపాడులో మిర్చిపోలాలను, వట్టిచెరుకూరులో వరి, కారంపూడిపాడులో తడిచిన ధాన్యాన్ని జేసీ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జెసితో రైతులు మాట్లాడుతూ 20 రోజుల్లో మొదటి కోతకు సిద్ధమయ్యే మిర్చి పొలాలు తుపాను కారణంగా వర్షం నీటిలో నాని వేరు పూర్తిగా చనిపోయి పంట ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల్లో నీరు నిలవటంతో పంటవాలిపోయి నీటిలో పూర్తిగా నాని పోయిందని, వరి కంకులు మొలకలెత్తిందని వాపోయారు. కౌలు ఎకరానికి రూ.50 వేలు చెల్లించామని, పంట పెట్టుబడికి రూ.లక్షకు పైగా ▶ 2లో

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - వినుకొండ : ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవాక్స్ యూనియన్ (ఎఐజిడిఎస్‌యు) పిలుపులో భాగంగా పట్టణంలోని బోసు బొమ్మ వద్ద గల పెద్ద పోస్ట్ ఆఫీస్ ఆవరణలో మంగళవారం నిరవధిక సమ్మెను చేశారు. నాయకులు మాట్లాడుతూ సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలని, 8 గంటల పని విధానం కల్పించాలని, 12, 24 ,36, అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, 180 రోజుల వరకు సెలవులు దాచుకొని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని కోరారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలి జిడిఎస్ కాంట్రిబ్యూషన్ ఎస్‌డిబిఎస్ 10 శాతం, డిపార్ట్మెంట్ 10 శాతం కాంట్రిబ్యూషన్ ఇవ్వాలన్నారు. తాత్కాలిక పెన్షన్ ఇవ్వాలని, రెగ్యులర్ జిడిఎస్‌లు సెలవు పెట్టినప్పుడు వర్కుల్లోడుతో సంబంధం లేకుండా సబ్ స్టెట్యూట్‌ను అనుమతించాలని కోరారు. టార్గెట్స్ మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను నిలిపేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు వై.పాపిరెడ్డి కార్యదర్శి పి.అజయ్ కుమార్, వైపి.గాలయ్య, జి.రామసుబ్బయ్య, జి.మల్లికార్జునరావు, ఎస్.కె నౌషిద్ బేగం, ఎస్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చేతిరాత పోటీల్లో వినుకొండ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - వినుకొండ : నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ హైదరాబాద్ గత నెలలో జాతీయస్థాయిలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో వినుకొండకు చెందిన శ్రీ ఆదిత్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆర్.యశ్వంత్ (10వ తరగతి), జి.ఆదిలక్ష్మి (10వ తరగతి), విద్యా వికాస్ హై స్కూల్‌కు చెందిన బత్తుల రాజశ్రీ (8వ తరగతి) బహుమతులు సాధించారు. భారతీయ విద్యా భవన్ హైదరాబాద్‌లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ప్రముఖ అంతర్జాతీయ చేతిరాత నిపుణులు వై.మల్లికార్జునరావు, ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర వీరికి బహుమతులు ప్రదానం చేశారు. తన దగ్గర శిక్షణ తీసుకున్న విద్యార్థులు బహుమతులు సాధించటం సంతోషంగా ఉందని ప్రముఖ చేతి రాత నిపుణుడు సోమేపల్లి వెంకట సీతారామయ్య చెప్పారు. చక్కటి చేతిరాత తో పాటు చక్కటి ప్రజెంటేషన్ స్కిల్స్‌ను కలిగి ఉంటే పరీక్షలలో అత్యధిక మార్కులను సులువుగా తెచ్చుకోగలుగుతారని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీ ఆదిత్య హైస్కూల్ డైరెక్టర్ వి.రవి, విద్యావికాస్ హైస్కూల్ డైరెక్టర్ తిరుమలశెట్టి బాలయ్య, గ్రోయింగ్ కిడ్స్ కిండర్ గార్డెన్ స్కూల్ డైరెక్టర్ చేకూరి ఏడుకొండలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

అడపా అశోక్‌కు అవార్డు

ప్రజాశక్తి-చిలకలూరిపేట : పట్టణానికి చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు అడపా అశోక్‌కు మనం ఫౌండేషన్ వారి ఇంటర్నేష నల్స్ హ్యూమన్ రైట్స్ అవార్డ్-2023ను ప్రదానం చేసింది. నరసరావుపేటలో హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.చక్రవర్తి ధ్రువపత్రాన్ని అందించారు. అశోక్‌కు బి.దాసు, షేక్ సిద్ధంబి శుభాకతోలు తెలిపారు.

కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

ప్రజాశక్తి-పెదకూరపాడు : రాష్ట్రానికి పునర్విభజన చట్టం ప్రకారం న్యాయం జరగాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సాధ్యమని యూత్ కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గంటా గోపి అన్నారు. మండలంలోని పరసలో 'యూత్ జోడో బూత్ జోడో' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గంటా గోపి మాట్లాడుతూ 2014 పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి న్యాయపరంగా రావలసిన హక్కులను సాధించడంలో గత ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కేసుల మాఫీ కోసం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్రంతో లాలూచీ పడిందని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. కార్యక్రమంలో శివాజీ, జాన్‌పాల్, వినయ్, తిరుపతిరావు, దయాకర్, గోపి పాల్గొన్నారు.

సమ్మె ఆరంభం

గుంటూరులో మాట్లాడుతున్న దీప్తి మనోజు

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు తెలిపాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం స్టేషన్‌రోడ్‌లోని గాంధీపార్క్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేసి ఆర్డీవో ఎం.శేషిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆందోళనకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మద్దతు తెలిపారు. గుంటూరులో నిరసనకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా నరసరావుపేటలో ఆందోళనకు యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డా దేవి అధ్యక్షత వహించారు. గుంటూరు, పల్నాడు జిల్లాల ప్రధాన కార్యదర్శులు దీప్తి మనోజ, గుంటూరు మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి నాలుగున్నరేళ్లుగా అనేక సార్లు, పలు రూపాల్లో ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత చర్చలకు పిలిచి, డిమాండ్లు ఏవీ అంగీకరించలేమంటూ చేతులెత్తేశారని, అనివార్యంగా సమ్మెలోకి వెళ్లాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని వివరించారు. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగులంటూ సంక్షేమ పథకాలనూ వర్తింపచేయడం లేదని, మరోవైపు కనీస వేతనాలు అమలు చేయకుండా గౌరవ వేతనాల పేరుతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌ను రద్దు చేయాలన్నారు. సుప్రీం కోర్టు అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. రాధా మాట్లాడుతూ నెలల తరబడి వేతనాలు, బిల్లులు పెండింగ్‌లో ఉంచటం వల్ల కేంద్రాల నిర్వహణ భారం అంగన్‌వాడీలపై పడుతుందన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చటానికి అవసరమైన ఫైలు ఏళ్ల తరబడి ఉన్నతాధికారుల వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ నుండి అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న సమస్యలనూ పరిష్కరించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి నాయకులు హెల్డా ఫ్లారిన్ మాట్లాడుతూ మాత శిశు సంరక్షణకు పాటుపడుతున్న అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. గుంటూరులో సిఐటియు నాయకులు ఎ.నికల్సన్, ఖాశింవలి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు చిన వెంకాయమ్మ, పద్మ, రమణ, వేదవతి, నరసరావుపేటలో సిఐటియు మండల అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, నాయకులు నిర్మల, ప్రసన్న, ఎఐటియుసి నాయకులు రాంబాబు, రంగయ్య, వెంకట్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

నరసరావుపేటలో ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నేతలు కాదు.. విధానాలు మారాలి..

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో స్థానిక సంస్థలకు ఎన్నికల్లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, అమరావతి రాజధానిని ధ్వంసం చేసిందని విమర్శించారు. ఇప్పుడు మంగళగిరికి ఎమ్మెల్యేని కూడా లేకుండా చేసిందన్నారు. పంచాయతి, మున్సిపాల్టీలకు ఎన్నికల్లేకుండా ఈ నియోజకవర్గంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి చేశారని ప్రశ్నించారు. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి తెలియని పరిస్థితిలో ప్రజలున్నారని అన్నారు. నియోజకవర్గానికి రూ.1250 కోట్లు విడుదల చేశామంటూ సిఎం ప్రకటించారేగాని ఆచరణలో రూ.138 కోట్లే విడుదల చేశారన్నారు. నేతలను మార్చారని నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు కొంతమంది సంబరాలు చేసుకోవడం, కొంతమంది నిరసనలకు దిగడం చూస్తుంటే ఇదంతా అధికారపార్టీ స్వార్థ ప్రయోజనాల కోసమే తప్ప జనం కోసం కాదన్నారు. సిపిఎం మాత్రం ప్రజల సమస్యలు ఎజెండాగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని చెప్పారు. ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలివ్వాలని పేదలు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నారని, ఈ సమస్య నేతలకు పట్టదా? అని న్రపశ్నించారు. సిపిఎం ఎమ్మెల్యేగా నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు వ్యవహరించిన సందర్భంలో అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా సిపిఎం నాయకులు ఎన్నికైన సందర్భాల్లోనే అనేక గ్రామాల్లో, మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో సమస్యలను పరిష్కరించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి సిపిఎం కృషి చేస్తుందన్నారు. ఇటీవల మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయానికి కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానమే కారణమన్నారు. బిజెపి గెలుపు దేశానికి ప్రమాదకరమని, మతాలు, కులాల మధ్య వివాదాలు పెట్టి ఆ పార్టీ గెలుస్తోందని విమర్శించారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో వేలాది మంది ప్రజలు ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్నారని, ఏళ్ల తరబడి జీవిస్తున్నా వారికి పట్టాలివ్వడం లేదని విమర్శించారు. ఇళ్ల పట్టాల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని చెప్పారు. దీంతోపాటు స్థానిక సమస్యలపైనా పోరాడతామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెంచుతోందని, వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కారానికి పోరాటం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, ఈమని అప్పారావు, మంగళగిరి, తాడేపల్లి పట్టణ కార్యదర్శులు వై.కమలాకర్, బి.వెంకటేశ్వర్లు, దుగ్గిరాల మండల కార్యదర్శి జె.బాలరాజు, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, జొన్న శివశంకరరావు పాల్గొన్నారు.

ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుంది : జెసి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చయిందని వివరించారు. కారంపూడిపాడులోని రైతులు మాట్లాడుతూ కోసిన వరిని కళ్లాల్లో ఎండబెట్టగా తుపాను కారణంగా వర్షం వల్ల పక్కన ఉన్న డ్రెయిన్ పొంగి ధాన్యం మొత్తం నానిపోయి మొలకలెత్తిందన్నారు. పూర్తిగా నష్టపోయామని, తడిచిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు పొలాల్లో నీరు వేగవంతంగా వెలుపలికి వెళ్లేలా వ్యవసాయ డ్రెయిన్లు పూర్తి స్థాయిలో పూడికతీత, అడ్డంకులు తొలగించాలన్నారు.

జెసి మాట్లాడుతూ 18వ తేదీ వరకు పంట నష్టం అంచనాలు వేస్తారని, 18 నుండి 22 వరకు సోషల్ ఆడిట్ కోసం సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, వీటిపై అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు. తుది జాబితా 26న ప్రభుత్వానికి ఇస్తామన్నారు. అధికారులు పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి వివరాలు చెప్పి సహకరించాలన్నారు. ఆలస్యంగా పొలాలు సాగు చేసిన వివరాలను ఈ-క్రాప్ బుకింగ్‌లో నమోదు చేయటానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, నమోదు చేయించుకోని వారు వెంటనే వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలుకు నిబంధనలు సడలించాలని కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు అందించామని, అనుమతులు రాగానే కొనుగోలును ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, హార్టి కల్చర్ సైంటిస్టు డాక్టర్ గిరిధరరావు, డీసీఎంఎస్ మేనేజర్ హరిగోపాల్, తహశీల్దారు నాసరయ్య, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పల్నాటి వీరారాధన ఉత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలు అరకొరగానే కల్పించారు. మహిళలు స్నానమాచరించటానికి తాత్కాలికంగా పరదా పట్టాలతో గదులు ఏర్పాటు చేశారు. అసలే చలికాలం అయినందున రాత్రివేళలో బస కోసం ఏర్పాట్లు లేవని సందర్శకులు పెదవివిరుస్తున్నారు. చారిత్రాత్మక పర్యాటక కేంద్రమైన ఈ ప్రదేశంలో శాశ్వత సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

మరోవైపు ఉత్సవాలపై కరువు, తుపానుల ప్రభావమూ ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ప్రతిఏటా మొదటిరోజు వందల సంఖ్యలో చివరి రెండ్రోజుల్లో వేలాది మంది ఉత్సవాలకు హాజరవుతుంటారు. అయితే ఈ ఏడాది ఆ సందడి వాతావరణం కనిపించడం లేదు. పరిమిత సంఖ్యలోనే సందర్శకులు హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం పెద్దగా శ్రద్ధ పెట్టినట్లు కనిపించడం లేదు. ప్రతిఏటా ఉత్సవాలకు నెల ముందే ఏర్పాట్లు, నిర్వహణపై సమీక్షలుండేవి. ఈ ఏడాది ఒకసారి మొక్కుబడిగా సమీక్షతో సరిపెట్టారు. జిల్లా పరిషత్, జెడ్‌పి పరిషత్ నుండి కూడా నిధులు కేటాయించినట్లు కనిపించడం లేదు. తొలిరోజు నుండే ప్రారంభమయ్యే ఎడ్ల పందేలు, సాంస్కృతిక కార్యక్రమాల సందడీ లేకుండా పోయింది.

మలివిడత మార్పులపై ఉత్కంఠ!

(మొదటి పేజీ తరువాయి)

అన్నింటికన్నా ఆర్థికపరమైన అంశాలు అభ్యర్థుల ఎంపికలో కీలక భూమిక పోషిస్తున్నాయని సీనియర్లు వాపోతున్నారు. ఇందులో భాగంగానే క్రోసూరు మండలం దొడ్లేరుకు చెందిన వ్యాపార వేత్త హనిమిరెడ్డిని బాపట్ల జిల్లా అద్ధంకి వైసిపి ఇన్‌ఛార్జిగా అవకాశం కల్పించారు. సీనియర్లు, సిట్టింగ్‌ల కంటే కొత్తముఖాలకే ప్రాధాన్యమిస్తున్నారు. మలివిడత మార్పుల్లో పొన్నూరు, తెనాలి, గుంటూరు తూర్పులపై దృష్టి సారించనున్నారు. పొన్నూరుకు కొత్త అభ్యర్థిని ఎంపిక చేస్తారని తెలిసింది. గుంటూరు తూర్పులో నూరిఫాతిమా, తెనాలిలో శివకుమార్ దాదాపు కొనసాగే అవకాశం ఉంది. ఎన్నికల్లో మీకు అవకావం ఇవ్వలేమని, తర్వాత ఏదోలా న్యాయం చేస్తామని ఉమ్మడి జిల్లాలో 10 మందికి స్పష్టం చేసినట్టు సమాచారం.

నిమ్మగడ్డ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

మంగళగిరిలో నివాళులర్పిస్తున్న పాశం రామరావు తదితరులు

ప్రజాశక్తి-మంగళగిరి

మాజీ ఎమ్మెల్యే, సిపిఎం జిల్లా నాయకులు నిమ్మగడ్డ రామ్మోహన్ రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కాంప్లెక్స్ వద్ద గల నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విగ్రహానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామారావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా, సిపిఎం నాయకులుగా నిమ్మగడ్డ రామ్మోహన్రావు మంగళగిరి నియోజకవర్గం, సమితి పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. అన్ని గ్రామాల్లో స్కూల్ కట్టించడం జరిగిందని అన్నారు. రైతులు పొలాలు వెళ్లేందుకు డొంక రోడ్ల నిర్మాణం, లిఫ్టుల నిర్మాణం జరిగిందని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పటికీ సాదాసీదాగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించారని, నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, ఈమని అప్పారావు, ఎస్ ఎస్ చంగయ్య , సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి వెంకటేశ్వర్లు, దుగ్గిరాల మండలం కార్యదర్శి జే బాలరాజు, మంగళగిరి పట్టణ కార్యదర్శి వరకు సభ్యులు వివి జవహర్లాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : ప్రజల కోసం నిస్వార్ధంగా సేవ చేసిన నిమ్మగడ్డ రామ్మోహనరావు చేసిన సేవలు మరువలేనివని సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి నివాళు లర్పించారు. నిమ్మగడ్డ 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం తాడేపల్లి మేకా అమరారెడ్డిభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల ప్రెసిడెంట్‌గా పదవి స్వీకరించినా కమిటీ అధ్యక్షునిగా ఉన్నా ఎమ్మెల్యేగా పని చేసినా వాటన్నింటికీ రామ్మోహనరావు వన్నె తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు, గాదె సుబ్బారెడ్డి, విజయ్‌బాబు, వై.బర్నబస్, డివి భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ప్రజానేత నిమ్మగడ్డ రామ్మోహన రావు 15వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు నిమ్మగడ్డ రామ్మోహన రావు నగర్ లోని రామ్మోహన రావు విగ్రహానికి మంగళవారం నివాళులు అర్పించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దేపూరు పద్మనాభ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని చేనేత కార్మిక సంఘం నాయకులు ఆనందం సత్యనారాయణ ఆవిష్కరించారు. నిమ్మగడ్డ స్వగ్రామం కృష్ణాయపాలెంలో నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివళులర్పించారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, సిపిఎం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కడవరకు కషిచేసిన నిమ్మగడ్డ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమైనదని అన్నారు. నిమ్మగడ్డ జీవితం నేటి తరాలకు స్పూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమ ంలో నిమ్మగడ్డ కుటుంబ సభ్యులతో పాటు, సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వ రరావు, ఈమని రామారావు, ఎస్.కె ఎర్ర పీరు, గడ్డం కృష్ణ, కుంభ ఆంజనేయులు, నండూరి శ్రీరామమూర్తి, షేక్ జానీ, అత్తలూరి వీర వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి సిపిఎం కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కృష్ణాయపాలెంలో నిమ్మగడ్డ రామ్మోహనరావు విగ్రహానికి నివాలులర్పిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

13, 14న కలెక్టరేట్‌ల వద్ద ఆశాల 36 గంటల ధర్నా

ప్రజాశక్తి- పెదకాకాని రూరల్

ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) పిలుపుమేరకు 13, 14 తేదీలలో 36 గంటల పాటు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని ఆశాలు తెలిపారు. మంగళవారం ఈమేరకు పిహెచ్‌సి వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధ్బంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజి మాట్లాడుతు ఆశాల ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యన్నారాయణ, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మేడికొండూరు : మండల సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రిత్విక్ కు వినతి పత్రం ఇచ్చారు. ఆశ వర్కర్స్ డిమాండ్స్ ను ప్రభుత్వం పరిష్కరించక పోవడంతో 36 గంటల ధర్నాలో పాల్గొనడానికి అనుమతి కోరుతూ వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ మండల కార్యదర్శి టి.టాన్యా సిఐటియు మండల కన్వీనర్ రామకష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ స్కూలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ విద్యార్థుల సేవలను దృష్టిలో పెట్టుకుని నర్సింగ్ స్కూల్ ఏర్పాటు కు సన్నాహాలు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి రాధికతో వివిధ విభాగాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివద్ధి, విస్తరణ లో భాగంగా నర్సింగ్ పాఠశాల ప్రదేశంలో నాట్కో సెంటర్ ను నెలకొల్పారని ఆయన చెప్పారు. అయితే అప్పటి నుంచి నర్సింగ్ విద్యార్థులు పాత భవనంలో రక్షణ లేకుండా ఉన్నారని ఆయన చెప్పారు. ఆ ప్రాంతమంతా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆయన అన్నారు. కొంతమంది విద్యార్థినులు అక్కడ జరుగుతున్నా లోటుపాట్లను వివరించారని ఆయన అన్నారు. నర్సింగ్ పాఠశాలను ఆకస్మికంగా పర్యటించినప్పుడు చెత్త చెదారంతో నిండి పోయిందని అదేవిధంగా భయానక వాతావరణం కనిపించిందని ఆయన అన్నారు. పేద ప్రజలకు సేవ చేస్తున్న నర్సింగ్ విద్యార్థినులకు అస్తవ్యస్తంగా ఉన్న భవనంలో ఉండటాన్ని గమనించి వారికి ఒక శాశ్వత భవనం నిర్మించాలన్న ఉద్దేశ్యంతో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు, డిఎంఈ డాక్టర్ నరసింహం లకు లేఖ కూడా రాసినట్లు చెప్పారు. ఉన్నతాధికారులు కూడా సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. వై యస్ ఆర్ ట్రేడ్ యూనియన్ ఎం జ్యోతి బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి రాధిక, నర్సింగ్ ట్యూటర్ గ్రేడ్ 2 వెల్లంపల్లి పద్మజ, నర్సింగ్ ట్యూటర్స్ గ్రేడ్ 2 కె సుజాత రాణి, అరుణ కుమారి పాల్గొన్నారు.

వైద్య ప్రమాణాలు పాటించడంలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టణంలోని ప్రకాష్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌కు వైద్య ప్రమాణాలు పాటించడంలో మొదటి స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా నాయకులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజు, మేకా వెంకటరామిరెడ్డి తదితరులు వైద్యాధికారిణి డాక్టర్ మానస మంజరిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆర్‌కె ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు నగరపాలక సంస్థ నిధులతో ఆస్పత్రి కార్పొరేట్ స్థాయిలో నిర్మానానికి కారణమయ్యారని చెప్పారు. తమ కేంద్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఆర్‌కెతో పాటు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ ఆస్పత్రికి సహాయ సహకారాలు అందిస్తామని వేణుగోపాలసోమిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్.దుర్గారావు, పెదగాలయ్య, కె.శ్రీనివాసరావు, స్టాఫ్ నర్సు అనూష, డిఇఒ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం (మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్) మెల్లెంపూడి గ్రామానికి చెందిన జంగా ప్రభాకర్‌రెడ్డి తండ్రి : శివరామిరెడ్డి తెలియజేయునది.

నాకు భారత ప్రభుత్వం 1989లో జారీ చేసిన పాస్‌పోర్టు పోయినది. నా యొక్క పాస్‌పోర్టు ది.01-12-2023 మెల్లెంపూడి నుండి తాడేపల్లి ఆటోలో వస్తుండగా జారి క్రిందపడిపోయినది. నేను తిరిగి వెతికినను కనిపించలేదు. తమరు నాకు భారత ప్రభుత్వం జారీ చేసిన పాస్‌పోర్టు వెతికి ఇప్పించగలరు. నా పాస్‌పోర్టు నెం. **HYDRO 4476889**

ఇట్లు
జంగా ప్రభాకరరెడ్డి,
సెల్ : 9000712440

GENERAL NOTICE

In the Court of the Prl. Senior Civil Judge: Guntur
SOP No: 73 / 2023

Between :
1)Manugunta Kavitha,W/o. Balaji Nehru, 2) Manugunta Bhargavi, D/o. Balaji Nehru, both are R/o. D.No.8-19/1-288, Ambedkar Nagar, 2nd lane, Guntur. ...Petitioners

And

1)Life Insurance Corporation of India, Rep. by its branch Manager, Amaravathi Road, Branch No.706, Guntur, 2)The Sr. Divisional Manager, Life Insurance Corporation of India, Jeevan Prakash Building, Divisional Office, Machilipatnam, Krishina Dt.,3)Life Insurance Corporation of India, Rep. by its Branch Manager, Proddutur Branch, Opp. 1 Town P.S., Ammavarisala, Proddatur 085642 51071, Cuddapah, 4)Munuguntu Lakshmi Devi, W/o.Subbarayudu, R/o. 3/33-A, Uppathivaripalli, Kongalaveedu, Kadapa, Andhra Pradesh. ...Respondents

పైనెంబరు యస్.ఓ.పి.లోని పిటీషనర్ల 1వ వారికి భర్త, 2వ వారికి తండ్రి గారైన మనుగుంట బాలాజీ నెహ్రూ గారు జీవించియున్న కాలంలో 1 & 3వ రెస్పాండెంట్స్ వద్ద ది.28-03-2008 & ది.15-09-2004న తీసుకున్న ఇన్సూరెన్స్ పాలసీ నెం.655213973 & 653321723గా నమోదుచేసుకొని యున్నారు. కావున సదరు రెస్పాండెంట్స్ కంపెనీల వద్ద నుండి పాలసీ మొత్తం తీసుకొనుటకు పిటీషనర్‌లను వారసులుగా గుర్తించమని కోరుచూ పై కోర్టువారి నందు వారసత్వ సర్టిఫికేట్ కొరకు పిటీషన్ దాఖలు చేసుకొనగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొన వలసి నదిగా శ్రీకోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.12-01-2024**నకు వాయిదా వేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10-30 ని॥**లకు అభ్యంతరములు ఉన్నవారు పై కోర్టువారి ఎదుట హాజరై వారికిగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

లక్కిశెట్టి ప్రసాద్, పిటీషనర్ల తరపు అడ్వకేట్,
రామనామ క్షేత్రం దగ్గర, గుంటూరు. సెల్: 9848590033

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 30/2023

బిట్వీన్ :
సింగంశెట్టి సంజీవ్‌కుమార్ .... వాది
అండ్
1. మోటమర్రి రామారావు (డైడ్) L.R.'s,
2. మోటమర్రి సత్యవతి
3. మోటమర్రి యోగి ఆంజనేయులు
Rep. by his G.P.A. Holder, పోలూరి రాజ్యం
4. మోటమర్రి మెహర్ ప్రసాద్
5. మేడం నాగలక్ష్మి .... ప్రతివాదులు

పై నెంబరు దావాలో 3, 4 నెంబర్ల ప్రతివాదులు శ్రీ కోర్టువారు పంపిన సమన్లను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన, సదరు 3, 4 నెంబర్ల ప్రతివాదులు పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట ది. 22-12-2023 తేదీన ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(By order of the Court)

పిడుగురాళ్ళ
తేది : 12-12-2023
ఇట్లు
దేవరశెట్టి అనంత చంద్రశేఖరరావు,
వాది తరపు న్యాయవాది, పిడుగురాళ్ళ.

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 29/2023

బిట్వీన్ :
గొడవర్తి వెంకట నారాయణ .... వాది
అండ్
1. మోటమర్రి రామారావు (డైడ్) L.R.'s,
2. మోటమర్రి సత్యవతి
3. మోటమర్రి యోగి ఆంజనేయులు
Rep. by his G.P.A. Holder, పోలూరి రాజ్యం
4. మోటమర్రి మెహర్ ప్రసాద్
5. మేడం నాగలక్ష్మి .... ప్రతివాదులు

పై నెంబరు దావాలో 3, 4 నెంబర్లు గల ప్రతివాదులు శ్రీ కోర్టువారు పంపిన సమన్లను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందు వలన, సదరు 3, 4 ప్రతివాదులు పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట ది. 22-12-2023 తేదీన ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(By order of the Court)

పిడుగురాళ్ళ
తేది : 12-12-2023
ఇట్లు
దేవరశెట్టి అనంత చంద్రశేఖరరావు,
వాది తరపు న్యాయవాది, పిడుగురాళ్ళ.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
O.S: 257/2020

వాది: ఆలపాటి వీరాస్వామి.
మరియు
ప్రతివాది: మల్లెల వెంకట నాగేశ్వరరావు S/o కృష్ణమూర్తి, ప్రభుత్వ ఉద్యోగి, D.No:25-311, పాత కాకతీయ స్కూల్ దగ్గర, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట పట్టణం.

పై నెంబరు దావాలో మీకు దావా నోటీసులు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ద్వారా పంపినను మీరు దావా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది.15-12-2023 న ఉదయం 10.30 ని.లకు మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ త్రిపురం రామకృష్ణ,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date : 12-12-2023**

E-Procurement Notice

I. **1. Number of Works : 67 (New & recall)** **2. Estimate Contract Value : 28016891/-**
2. Name of Work :- Construction of Roads, Culverts, drain and Arch in various places Chilakaluripet Municipality under GGMP and General funds
4. Bid Document Download Start Date : 13-12-2023 11.00 AM
5. Bid Document Download End Date : 20-12-2023 4.00 PM
6. Bid Submission Closing Date : 20-12-2023 4.30 PM

7. Name and address of the office : **Commissioner**
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

e-Procurement Tender Notice
Tender Notice No. 26/2023-24/E1/SAPMPLTY, Dt.12-12-2023

1.	No. of Works	8.00 Nos.
2.	Total Value of Works	24.35 Lakhs
3.	Bid Document Download Starting Date	13-12-2023 11-00 AM
4.	Bid Document Download End Date	29-12-2023 2-00 PM
5.	Last Date & Time for receipt of bids	29-12-2023 3-00 PM
6.	Bid Opening Date	29-12-2023 4-00 PM

Further details can be seen @ e-Procurement market place at
www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
Sattenapalle Municipality, Sattenapalle.

పోస్టల్ ఉద్యోగుల ఒక్కరోజు సమ్మె

ప్రజాశక్తి - మాచర్ల : పోస్టల్ ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు మంగళవారం ఒక్క రోజు సమ్మెను ఉద్యోగులు విజయవంతం చేశారు. స్థానిక తపాల కార్యాలయం వద్ద తమ డిమాండ్స్‌ను ప్లే కార్డ్సు రూపంలో పట్టుకోని నిరసన శిబిరంలో పాల్గొన్నారు. 7వ వేతన కమిటీలో అమలవ్వని అంశాలపై ఇప్పటికే మూడంచెల నిరసన ముగిసిందన్నారు. సమస్యలను పరిష్కరించకుండా చర్చల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని జెఎసి కన్వీనర్ అజయ్‌కుమార్ విమర్శించారు. సమ్మెలో ఉద్యోగుల సంఘ నాయకులు రామారావు, శర్మ, బ్రాంచీ పోస్టు మాస్టర్లు ఆర్.బుజ్జినాయక్, ఎం.మురళికృష్ణ, జిడిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని నిద్ర లేపడానికి నివేదిక : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తుపాను బాధితుల కష్టాలు తెలియచేయడానికే నివేదిక సిద్ధం చేస్తున్నామని, తుపాను ధాటికి రాష్ట్రంలో 22 లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశామని మాజీమంత్రి పత్తిపాటి పుల్లా రావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం మానుకొండ వారిపాలెంలో తుపానుకు దెబ్బతిన్న శనగ, పొగాకు, మిరప, వరి పంటలను టిడిపి బృందం మంగళవారం పరిశీలించి, రైతులతో మాట్లాడింది. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లా డుతూ ఒకవైపు రైతులు పంట నష్టపోయి నిద్రల్లేని రాత్రులు గడుపుతుంటే జగన్‌కు మాత్రం ఎవరిని ఎక్కడికి మార్చాలి, ఏ పార్టీ నుంచి ఎవర్ని లాక్కోవాలనే ధ్యాస తప్ప మరోటి లేకపో వడం దుర్మార్గమన్నారు. కనీసం ఏ పంటకు ఎంత నష్టపరి హారం ఇస్తారో ప్రకటనే చేయలేదని విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీ, ఈ-క్రాపింగ్ ఎంత బుక్ చేశారో కూడా చెప్పడం లేద న్నారు. జనవరి 20 తర్వాత ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, అందుకే తక్షణం నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తడిసినధాన్యం, మిరపను కొనాలన్నారు. చిలకలూరిపేటలో మంత్రి విడదల రజిని చేసిన అవినీతి, దుర్మార్గాల్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, చివరికి ఆ పార్టీ నాయకులు కూడా జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

కెసిపిలో మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - మాచర్ల : కెసిపి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులను తరచూ ఏర్పాటు చేస్తున్నా మని, వాటిని ఉపయోగించుకొని ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ అన్నారు. స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ ఇఎస్ఐ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న సుమారు 350 మంది ఉద్యోగులు, కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు జ్యోతి, శరత్, విష్ణు వైద్యసేవలు అందించగా కెసిపి అధికారులు వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి, సత్తెనపల్లి రూరల్ : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలోనూ మంగళవారం నుండి సమ్మె చేపట్టారు. సత్తెనపల్లిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక పుతంభాక భవన్ నుండి తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి వినతిపత్రాన్ని ఇచ్చారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు సిఐటియు మద్దతు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ కంటే ఎక్కువగా వేతనాలిస్తామని జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారని, తక్షణం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం సమ్మె శిబిరం ఏర్పాటు కోసం పట్టణ పోలీసులకు అంగన్వాడీ కార్యకర్తలు నోటీసు ఇచ్చారు.

ఇదిలా ఉండగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సత్తెనపల్లి ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీల సదస్సు జి.సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్‌కుమార్ మాట్లాడుతూ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 ఏళ్లకు పెంచాలని అన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబలో ఒకరికి ఉద్యోగం, బీమా ఇవ్వాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, అంగన్వాడీ నాయకులు కెఎస్‌కె సుజాత, అహల్యా, జ్యోతి, అంజలి, చాముండేశ్వరి, భవానీ, నాగమణి, విజయలక్ష్మి ధనలక్ష్మి అమల, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : స్తానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ల ఆధ్వర్యంలో సమ్మె శిబిరం ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. పలు యూనియన్ల నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎఎల్ ప్రసన్నకుమారి, ఎం.సారమ్మ, విజయకుమారి, జి.పద్మ, జె.పద్మావతి,

డి.బీబులు, ఎస్‌కె మున్ని, ఉమాశంకరి, వి.ప్రసూనాంబ, శ్రీదేవి, సీతామహాలక్ష్మి, శేషు కుమారి, కృష్ణకుమారి, సుజాత, శారద పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట : స్థానిక పండరీపురంలోని సిఐటియు కార్యాలయం నుండి అంగన్వాడీలు భారీ ప్రదర్శన చేపట్టారు. ఎన్ఆర్‌టి సెంటర్, రిజిస్ట్రార్ కార్యాలయం, గడియారం స్తంభం, తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ కొనసాగింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు వినతి పత్రాలను ఇచ్చారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు జి.సావిత్ర మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సానుకుల స్పందన లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. గురువారం నుండి తహశీల్దార్ కార్యాలయం వద్దే వంటావార్పు చేపడతామని ప్రకటించారు. రమాదేవి, పి.వెంకటేశ్వర్లు, టి.ప్రతాప్‌కుమార్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి : మండల కేంద్రమైన దాచేపల్లిలోని బొడ్రాయి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నాయకులు మల్లేశ్వరి, ప్రమీల మాట్లాడారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడీలు అన్నపూర్ణ, శ్రీదేవి భారతీ, భవాని జ్యోతి, విజయలక్ష్మి, వెంకాయమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు : మండల కేంద్రమైన ఈపూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఈపూరు, బొల్లాపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేపట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. నాయకులు ఎం.దేవసహాయం, వెంకటరమణ, సరోజిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి హైలాండ్ సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేశారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ హజ్రా, డి.శాంతమణి మాట్లాడుతూ తెలంగాణ కంటే మెరుగైన వేతనాలు పెంచుతామని చెప్పారని, ఇప్పటివరకు ఒక్క రూపాయి పెంచలేదని మండిపడ్డారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్‌తో కూడిన సౌకర్యాలు కల్పించాలని, ఫేస్‌యాప్‌ను వెటంటనే రద్దు చేయాలని, వైఎస్ఆర్ పోషణ మెనూ నాణ్యమైనది సరఫరా చేయాలని కోరారు. నాయకులు శివరంజని, కవిత, వెంకటరమణ, జోష్ణ, శాంతి కుమారి, జయశ్రీ, హసీనా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు ఉషారాణి మాట్లాడుతూ రిటైర్‌మెంట్ వయస్సును 62కు సవరించాలన్నారు. అంగన్‌వాడీలు, హెల్పర్స్ చనిపోతే మట్టి ఖర్చుల క్రింద రూ.50 వేలు ఇవ్వాలని, బీమా వర్తింపు చేయాలని కోరారు. నాయకులు సైదమ్మ, మల్లేశ్వరి, మహాలక్ష్మి, రుక్మిణి, సిఐటియు నాయకులు సురేష్, వెంకటరత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు : సమ్మె సందర్భంగా ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సభ, అనంతరం నిరసన ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడుతూ మాట తప్పను మడమతిప్పను అంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనీసం అంనగ్వాడీల సమస్యలపై చర్చించడానికి కూడా సిద్ధమవడం లేదని, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. యూనియన్ క్రోసూరు ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు శివపార్వతి జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఏ రోజుకు ఆ రోజు పని భారం తీవ్రంగా పెరుగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. రకరకాల యాప్‌ల పేరుతో పని భారం పెరిగిందని, యాప్‌లను క్రోడీకరించి ఒకే దానిలో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడి సెంటర్లకు వస్తున్న చిన్న గుడ్లు, పాడైన కందిపప్పు, ఇతర తేడాలతో ఫీడింగ్ వస్తే దానికి అంగన్వాడీలను బాధ్యులుగా చేయటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాన్నారు. నాయకులు రేవతి, ఉషా, డివి సామ్రాజ్యం, కుమారి, శోభ, అషాబేగం, విజయలక్ష్మి, మెరీనా, మంగమ్మ, ధనలక్ష్మి, వెంకాయమ్మ, అప్రీఫూన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెదకూరపాడు : మండలంలోని తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీలు ధర్నా చేశారు. పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

అంగన్వాడీల సమ్మె సైరన్

మంగళగిరిలో దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

సిపిఎం, టిడిపి, జనసేన, సిఐటియు, ప్రజాసంఘాల నాయకుల మద్దతు - దీక్షా శిబిరాలు సందర్శన

తమ న్యాయమైన డిమాండ్ల కోసం అంగన్‌వాడీలు జిల్లాలో సమబాట పట్టారు. వీరికి సిపిఎం, టిడిపి, జనసేన, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాలను సందర్శించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి

అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో అంగన్వాడీల నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు జె వ రాఘవులు, యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు ప్రసంగించారు. తొలుత మంగళగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి బాలకృష్ణ, ఎఐటియుసి నాయకులు ఏ ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వర, జి దుర్గారావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం పకీరయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం బాలాజీ, యూనియన్ నాయకులు హేమలత, జయశ్రీ, రుక్మిణి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరవధిక సమ్మె శిబిరము ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని రామారావు సందర్శించి మద్దతు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలు డి శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ అంగన్వాడీలు పేద ప్రజలకు పౌష్టిక ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాంటి అంగన్వాడి సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం రవి, ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం నాయకులు డి వెంకట్ రెడ్డి, వై కమలాకర్, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని దీక్షలకు మద్దతు తెలుపుతున్న టిడిపి నాయకులు

వట్టిచెరుకూరు దీక్షలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

తాడికొండలో

దుగ్గిరాలలో నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి ఎంపిడిఒ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు అందరూ సమ్మెలో పాల్గొని నిరసనకు రావడంతో శిబిరం అంగన్‌వాడీ కార్యకర్తలతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ సిఎం ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణ కంటే అధికంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి నాయకులు టి.వెంకటయ్య, ప్రజాశక్తి పిడిపిపి ప్రెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ.శౌరిబర్తులం మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటే శ్వర్లు, ఫాతిమ, సరళ, కవిత, వరలక్ష్మి, ఎ.శోభా రాణి, వైదేహి, లక్ష్మి, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం లోని అంగన్ వాడీ కేంద్రాలు మూతబడ్డాయి. సిఐటియు అధర్యంలో అంగన్ వాడీలు, సహాయకులు సమ్మబాట పట్టారు. తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు,లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చెయ్యాలని తదితర డిమాండ్లతో రాజధాని ప్రాంతం తుళ్లూరులో సమ్మె చేపట్టారు.సమ్మెకు సిఐటి యు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని అన్ని గ్రామాల అంగనవాడి వర్కర్స్ మండల సిఐటియు నాయకులు బొట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె ప్రారంభించారు. యూనియన్ మండల కార్యదర్శి ధనలక్ష్మి ,పలువురు అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) చేపట్టినటువంటి నిరవధిక సమ్మె శిబిరమును ప్రత్తిపాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు వీ నాగరాజుకుమారి, ఎన్ సుభాషిని, కుసుమ తదితరులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి రాకముందు అంగన్వాడీలకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని చెప్పేసి నాలుగున్నర సంవత్సరాలుగా వివిధ రకాల ఆందోళన చేపట్టిన తర్వాత ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగామని, సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. శిబిరంలో నాయకులు కరీ మున్, వనజ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ధనలక్ష్మి, జ్యోతి, నజీరా తదితరులు మద్దతు తెలిపారు.

వట్టిచెరుకూరు : వట్టిచెరుకూరు దీక్షా శిబిరంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, మండల కార్యదర్శి జి నాగరాజు ప్రసంగిం చారు. కార్యక్రమంలో నాయకులు నవరత్న మని, ధనలక్ష్మి, శ్రీలక్ష్మి, వాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా అంగన్వాడీల సమ్మె శిబిరంలో పలువురు మద్దతు తెలిపారు. సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలి వ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినిసెంటర్‌లను మెయిన్ సెంటర్‌లుగా మారాలని తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు, హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ వాని రెడ్డి ప్రసన్న రాధిక, బండ్లమూడి లక్ష్మీ రాధాదేవి, అంగన్వాడి డ్వాక్రా సాధికార సంస్థ గుంటూరు తూర్పు ప్రతినిధి కె. కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలులో సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆంగన్వాడీలు సమ్మె శిబిరం ప్రారంభించారు. దీక్షలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీ నారాయణ మద్దతు తెలిపి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు పద్మావతి, విజయలక్ష్మి, సలీమా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

పెరిగిన నిత్యవసర వస్తువులకు అనుగుణంగా అంగన్వాడీ కార్యకర్తల వేతనాలు పెంచాలని సిపిఎం నాయకులు ములక శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చుకునేందుకు అంగన్వాడీ కార్యకర్తలు కొల్లూరు గ్రామ కచేరి వద్ద దీక్షలు ప్రారంబించారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

దుగ్గిరాలలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షుడు జెట్టి బాలరాజు, యూనియన్ ఈ మనీ సెక్టార్ పి జయ దుగ్గిరాల సెక్టార్ అన్నపూర్ణ, సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక విఎస్ఆర్ కళాశాల ఎదుట ప్రధాన రహదారిపై ఎపి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు, అంగన్వాడీ, వర్కర్లు, ఆయాలు పెద్దఎత్తున ఆందోళన చేశారు. అంగన్వాడీలు నిర్వహిస్తున్న న్యాయపోరాటానికి తమవంతు మద్దతు తెలుపుతామని సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. దీక్షలకు మద్దతు తెలిపి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు ప్రధానంగా అంగన్వాడీలకు అనుసంధానంగా ఉన్నటువంటి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రైవేటీకరణ, విద్యాశాఖలో విలీనం చేయొద్దని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని, లేదంటే అంగన్వాడీలకు తోడుగా సమ్మె ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు

అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియం ఆధ్వర్యంలో పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లోని రామాలయం పక్కన అంగన్వాడీల నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. దీక్షలకు మద్దతు తెలిపి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ ప్రసంగించారు. ముందగా అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించి పెదనందిపాడు పిహెచ్‌సి నోడల్ అధికారి అరుంధతమ్మకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీదేవి, శివపార్వతి, నాయకులు మద్దూరి సరిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద సమ్మెను ప్రారంభించారు. అంగన్వాడీలకు మద్దతుగా సీఐటీయూ జిల్లా కోశాధికారి మంచికలపూడి సాంబశివరావు సీఐటీయూ మండల నాయకులు గాంధీ రాంమోహనరావు, రైతు సంఘం నాయకులు కనగాల పూర్ణ చంద్రరావు, భాస్కరరావు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

పెదకాకాని సెంటర్లో అంగన్వాడీల దీక్షలకు సిఐటియు, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నన్నపనేని శివాజి, టిడిపినాయకులు వలేటి మరళికృష్ణ తదితరులు మద్దతు తెలిపి ప్రసంగించారు.

పొన్నూరు దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న వై నేతాజీ

చేబ్రోలు దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

మంగళగిరిలో మాట్లాడుతున్న జెవి రాఘవులు

కొల్లిపరలో దీక్షలకు మద్దతు తెలుపుతున్న సాంబిరెడ్డి

తెనాలిలో దీక్షలకు మద్దతు తెలుపుతున్న మాజీ మంత్రి ఆలపాటి

తాడేపల్లిలో ప్రారంభమైన దీక్షలు

తుళ్లూరు దీక్షల్లో అంగన్వాడీలు

పెదనందిపాడులో నిరసన

ప్రత్తిపాడులో

మేడికొండూరులో

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

తెలుగు యువత పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కె.సుధీర్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి ద్వారానే రాష్ట్రాభివృద్ధి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలుగు యువత పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కె.సుధీర్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుయువత పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోటా సుధీర్ బాబు మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజలను అయోమయంలో పడేశారన్నారని విమర్శించారు. టిడిపి హయాంలో అభివృద్ధి,సంక్షేమం అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు,కార్మికులు, రైతులు ముఖ్యంగా యువత విజ్ఞతతో ఆలోచించి ఓటు హక్కు ద్వారా వైసిపికి గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

15న విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈనెల 15న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న వేడుకలలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డు లో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతులకు రన్నింగ్, డిస్కస్ త్రో ,షార్ట్ పుట్, లాంగ్ జంప్ మరియు చెస్ వంటి ఆటలు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల ట్రాన్స్ జెండర్స్ ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా అధికారిణి సిహెచ్ సువార్త మంగళవారం ప్రకటనలో తెలిపారు.

డాక్టర్ సరికొండ రమాదేవికి సాహితీరత్న జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి కి చెందిన డాక్టర్ సరికొండ రమాదేవికి తెలుగు వెలుగు సాహితి వేదిక గ్రేటర్ వరంగల్ వారి (జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో) సాహితీ రత్న జాతీయ పురస్కార ప్రధానం చేశారు. ఈనెల 10 వ తేదీన విజయవాడ స్థానిక రాఘవయ్య పార్క్ వద్ద గల బాలోత్సవ భవనం లొ తెలుగు వెలుగు సాహితి వేదిక గ్రేటర్ వరంగల్ వారిచే ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,కేరళ ఐదు రాష్ట్రాలస్థాయిలో వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన దాదాపు 200 మందికి కళలు, సాంఘిక సేవా, విద్య, వైద్య, అర్చక, భారత నాట్యం, రంగాలలో పురస్కారాలు ప్రదానం చేశారు. పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో సాహితీ రత్న జాతీయ ఈ పురస్కారం ఆమెకు అందచేశారు. ఈ సందర్భంగా రమా దేవికి శాలువా, జ్ఞాపిక, పతకం ప్రశంసాపత్రం ప్రధానం చేశారు. సత్తెనపల్లి లొ వివిధ కళా సంస్థలు అధ్యక్షులు కార్యదర్శులు డాక్టర్ సరికొండ రమాదేవిని ప్రశంసించారు.

ఆశ వర్కర్ల దీక్షను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఈ నెల 14,15వ తేదీల్లో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పల్నాడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద 36 గంటల దీక్షలు జయప్రదం చేయాలని కోరుతూ పల్నాడు ప్రాంతంలో పలు పిహెచ్ఎల్ నోటీసులు సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి శివ కుమారి మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పని భారం పెరిగిందని పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి శ్రమను దోచుకుంటుందని ఆమె విమర్శించారు. ఎరిగిన నిత్యాసరవస్తుల ధరలకు అనుగుణంగా 26000 పెంచాలని రిటైర్మెంట్,బెనిఫిట్స్ ఇవ్వాలని,పేస్ యాప్ ను రద్దు చేయాలని రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, సచివాలయాలు. పీహెచ్సీలోఏదో ఒక చోట మాత్రమే పని చేయించాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా దాచేపల్లి, కరాలపాడు, మాచవరం, పిడుగురాళ్ల ప్రాథమిక వైద్య అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. సిఐటియు నాయకులు టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కావూరు పి.హెచ్.సి.లో ఆ డాక్టర్ కు ఆశా వర్కర్లు ఈ నెల 14,15 తేదీలలో తమ సమస్యల పరిష్కరానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్క్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శి జ్యోతి కె. మరియ, సరస్వతిలు మాట్లాడు తూ కనీస వేతనాలు చెల్లించాలని పని వారాన్ని

తగ్గించాలని ఆన్లైన్ లేదా రికార్డ్స్ పని ఏదైనా ఒక పని ఒక్కసారి మాత్రమే చేయించాలని మొబైల్ పనులు పై శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు తదితరులు అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే వంటా వార్పు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా గణపవరం, చిలకలూరిపేట,నాదెండ్ల లో ఆయా పి.హెచ్.సి.లలో కూడా కూడా సమ్మె నోటీసులు ఇచ్చినట్టు చెప్పారు.

నిర్ణీత గడువులోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

నిర్ణీత గడువు లోగా పల్నాడు జిల్లా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈఆర్వోలు, ఏఇ ఈఆర్వోలు లతో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఆర్ఓ వినాయకం పాల్గొన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని, కొత్త ఓటర్లను తయారు చేయాలని, 6,7,8 పామ్ లను సత్వరం పరిష్కరించాలని, చనిపోయిన వారి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు.ఓటర్ల జాబితాను జనవరి 5 నాటికి పూర్తిస్థాయి సమాచారంతో ఎలక్షన్ కమిషన్ కు నివేదించాలని సూచించారు. దీనికి సంబంధించి ఢిల్లీలో జరిగే ఎలక్షన్ కమిషన్ సమావేశానికి హాజరు కానున్న నేపథ్యంలో అన్ని రకాల సమస్యలను పరిష్కరించేలా విధివిధానాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జనవరి 5 నాటికి జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్,జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, అధికారులు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ రేపు (అనగా14) మిని జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి కె. సంజీవరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశాల మేరకు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో నవోదయంలో భాగంగా జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మిని జాబ్ డ్రైవ్ ను నరసరావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు హెటిరో డ్రగ్స్, మిట్టపల్లి స్పిన్నర్స్ ప్రైవేటు లిమిటెడ్ మరియు ప్రదక్షణ ఫిన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల అర్హతలు పరిశీలించి రూ 10 వేలు నుండి 25 వేలు వరకు వేతనాలు చెల్లిస్తాయన్నారు. 10 తరగతి నుండి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగాల వరకు చదువుకుని 18 నుండి 30 ఏళ్ళ వయసు లోపు గల నిరుద్యోగ యువతి యువకులు అర్హులన్నారు. అభ్యర్థి పూర్తి వివరాలు, విద్యార్హత పత్రాలు,ఆధార్ కార్డ్ జిరాక్స్ లు, ఫోటో తో హాజరు కావాలన్నారు. ఆసక్తి కలిగిన యువత www.apssdc.in లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8328544388, 9160200652లో సం ప్రదించాలని సూచించారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో రైతాంగం, పేద ప్రజల కష్టజీవుల సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని 2024 ఎన్నికల్లో ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ప్రజలు ఇంటికి సాగనంపుతారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్‌లో జరిగిన సిపిఐ నియోజకవర్గ సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు ఇటీవల వచ్చిన మిఛాంగ్ తుఫాను ను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం రాష్ట్రానికి 50వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అఖిలపక్ష రాజకీయ పార్టీలను సమీకరించి అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి డిసెంబర్ 14వ తేదీన రాష్ట్రంలో అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద రైతాంగం రైతు కూలీలు తో ధర్నాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ ఇస్తున్న పెన్షన్ 2750 రు.లను 6 వేల రూపాయలుగా పెంచి ఇవ్వాలని వికలాంగులకు ఇప్పుడు ఇస్తున్న 3 వేల రూపాయలు పెన్షన్ 7 వేల రూపాయలు గా పెంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ వికలాంగుల పెన్షన్ దారుల కమిటీలు ఏర్పాటు చేసి వారి పెన్షన్ల పెంపుదలకు పోరాట కార్యక్రమాన్ని కూడా రూపొందిస్తున్నట్లు తెలిపారు



సర్పంచ్ ల సమావేశంలో పాల్గొన్న నాయకులు

కోస్తా జిల్లాల పంచాయతీరాజ్ సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన గ్రామపంచాయతీ నిధులను పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలి లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచ్ అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వహణ కార్యదర్శి మేదరమెట్ల శివశంకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సత్తెనపల్లి నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎదర రామారావు ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో నియోజకవర్గ సర్పంచ్ల సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. 16 డిమాండ్లను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు



వాలంటీర్లు, గృహసారధులతో సమావేశం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం వినుకొండ నియోజకవర్గ స్థాయి వాలంటీర్లు,గృహసారధుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా బొల్లాపల్లి మండలం లోని అన్ని సచివాలయాల వాలంటీర్లు, గహసారధులు గ్రామ సచివాలయ కన్వీనర్ తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్ల చేసే సేవా కార్యక్రమాలు అనేకమని, కరోన సమయంలో వారు చేసిన సేవలు వర్ణనాతీతం అని అన్నారు. అలాగే వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాగా వాలంటీర్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు తక్షణం నష్టపరిహారమివ్వాలి

అధికారులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఇటీవల తుపాను కారణంగా పంటల నీట మునిగి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు, పంట నష్టం అంచనా వేసి, తక్షణమే రైతులకు నష్టపరిహారం అందించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివ శంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో రైతు, కౌలు రైతు సంఘం నాయకులతో కలిసి ముంపునకు గురైన పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రం అధికారి శాంతిశ్రీని కలిసి, పంట నష్టంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఆమెకు రైతు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ పంటలు నీట మునగడానికి ప్రధాన కారణం పంట పొలాల డ్రైనేజీ కాలువ పూడుకు పోవడమేనని అన్నారు. ఈ సంవత్సర కాలంలో, రెండు పర్యాయాలు అధిక వర్షాలు కురిసి, పంటలు వేసిన రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వేలకు వేలు అప్పులు తీసుకొని, సేద్యం చేసే రైతు అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.

వ్యవసాయ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ధాన్యం రైతులకు రూ.25,000, వాణిజ్య పంటలైన అరటి, కంద, ఆకుకూరలు తదితర పంటలు నష్టపోయిన రైతులకు రూ.50,000 పంట నష్ట పరిహారంగా అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. కౌలు రైతు గుర్తింపు కార్డుతో సంబంధం లేకుండా పంట నష్టం అంచనా వేసి, వారికి కూడా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు డి.వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పి.


ఆర్‌బికె అధికారి శాంతిశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న జొన్న శివ శంకరరావు, రైతు నాయకులు

కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పి.శివ నాగేశ్వరరావు, పి శంకరరావు పాల్గొన్నారు.

కౌలు రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

చుట్టుపక్కల రైతులతో సంప్రదించి సిసిఆర్సి కార్డు లేని కౌలు రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. రైతులందరికీ సిసిఆర్సి కార్డు లేనందున నష్టపరిహారం అందకపోతే తీవ్రంగా నష్టపోతారన్నారు. తడిసిన , రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. రబీలో పూర్తి సబ్సిడీపై విత్తనాలు రైతులందరికీ అందజేయాలన్నారు. ఈ మేరకు రైతు భరోసా కేంద్రం అధికారులు లావణ్య, శిరీష లకు అర్జీని ఇచ్చారు. కార్యక్రమంలో కౌలు రైతు సం ఘం నాయకులు కె.దావీదు, ఎం.అం జయ్య, కౌలు రైతులు ఎన్.మరియదాసు, ఎ.ఆశీర్వాదం షేక్ యాసిన్, షేక్ కరీముల్లా, షేక్ ఖాన్ ప్రతీఫ్, మల్లా చిన్న నరసింహారావు, కె.రామా రావు, ఎం.రాజేష్ పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల కోసం 20న పికెటింగ్

ప్రజాశక్తి-మంగళగిరి

ఈనెల 20వ తేదీన మంగళగిరి నియోజకవర్గం లో ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న 20 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంటిఎ సి మంగళగిరి కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పికెటింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నటు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం నియోజక వర్గ విస్తృత సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ఈ నెల 16వ తేదీ నుండి 19 తేదీ వరకు మంగళగిరిలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం కార్య టకర్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

వివిఎం, వివి ప్యాట్‌లపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిఎం, వివి ప్యాట్ లపై ఓటర్లు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వై హరిహర నాథ్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన కేంద్రం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రం, మొబైల్ ఈవీఎం ప్రచార రథం ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎఇఆర్ఒ శ్రీకాంత్ కేదార్నాథ్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం), వీవీ ప్యాట్ ల వినియోగంపై విస్తతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని మంగళగిరి అర్బన్ అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారి కె. హేమమాలిని సంబంధిత అధికారులను ఆదేశించారు. 48వ బూత్ లో ఈవీఎంల వినియోగంపై అవగాహన కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల వ్యాప్తంగా నష్టపరిహారం అంచనా ముమ్మరంగా సాగుతుంది. మండల వ్యవసాయ శాఖాధికారి పి.శిరీష ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం దుగ్గిరాలలోని ఉత్తరం వైపు పొలాలలో నష్టపరిహారం అంచనా వేశారు. మండల వ్యాప్తంగా 20 వేల ఎకరాల మాగాణి భూములు, 3 వేల ఎకరాల మెట్ట భూములు కూడా ఈ-క్రాప్ బుకింగ్ చేయించినట్లు, ఈ నెల 18వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని విషదల,మందపాడులలో మిర్చి పంటలను లాంఫామ్ శాస్త్రవేత్త నాగలక్ష్మి పరిశీలించారు.

నష్టపోయిన పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ బృందం

ఇటీవల తుఫాను ప్రభావానికి అధిక వర్షానికి గురై తీవ్రంగా నష్టపోయినటువంటి మిర్చి పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితులలో పంట పొలం రికవరీ నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. దెబ్బతిన్న మిర్చి పంటలను అంచనా వేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు శాస్త్రవేత్త తెలిపారు.

వేదసాత్వికను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుకన్య, పిఈటి రన్ను హుస్సేన్

ఇంటెల్ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మేడికొండూరు

పెదకాకాని మండలంలోని నంబూరులోని వివిఐటి కాలేజ్‌లో జరిగిన బాల ఉత్సవ్ కార్యక్రమంలో మండలంలోని పేరేచర్ల ఇంటెల్ వేద సాత్విక పాల్గొని లఘు చరిత్ర విశ్లేషణలో అత్యంత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్లో విద్యార్థినికి మంగళవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ వెలికితీయడానికి సహకరించే ప్రతి అవకాశం వారికి అందుబాటులో ఉం చాలని , తల్లి దండ్రులు కూడా అదే బాటలో నడవాలని ఆకాంక్షించారు. వేద సాత్వికను ప్రధానోపాధ్యాయు రాలు సుకన్య, పిడి షేక్ రన్ను హుస్సేన్ అభినందించారు.

హక్కుల కోసం ఉద్యమించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

దేశంలోని సామాన్య శ్రామిక ప్రజల హక్కుల కోసం ప్రజలు మిలిటెంట్ ఉద్యమాలను చేపట్టాలని దిశ విద్యార్థి సంఘం (డీఎస్ఓ) జాతీయ నాయకులు అవినాష్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జన్ అధికార యాత్ర మంగళవారం నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తపేటలోని నిర్మలా స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్య పరిచేందుకు భగత్ సింగ్ జన్ అధికార్ యాత్ర డిసెంబర్ 10వ తేదీ కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ప్రారంభించినట్లు చెప్పారు. ఈ యాత్ర దేశంలోని 13 రాష్ట్రాలు, 80కు పైగా జిల్లాల మీదుగా ప్రయాణించి మార్చి 3 న ఢిల్లీకి చేరుకుంటుందన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం యర్రబాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, సరైన అవగాహనతో కట్టడి చేయ వచ్చని చెప్పారు. బి రమేష్, డాక్టర్ వి రాజేష్, డాక్టర్ ఐశ్వర్య పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరులో ఈ నెల 9వ తేదీన జరిగిన అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు ప్రధాన కారకులు అర్బన్ పోలీసులేనని మంగళవారం పొన్నూరు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ కు ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు అత్యుత్సాహంతో దాడి చేయడంతో పాటు కేసులు బనాయించటం పై వారు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులపై తగిన చర్యలు తీసుకొని అంబేద్కర్ సమాజానికి న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారావు, లాయర్ బాజీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలిపితే అరెస్టులు దారుణం

ప్రజాశక్తి-మంగళగిరి

విశాఖలో ట్రైకూన్ కూడలి మూసి వేతకు నిరసనగా జనసేన పార్టీ చేపట్టిన మహాధర్నాను అడ్డుకోవడం, పిఎసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తో పాటు పార్టీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం దారుణమని కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షుడు తిరుమలశెట్టి కొండలరావు విమర్శించారు. స్థానికంగా కాపు సంక్షేమ సేన,జనసేన పార్టీ నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడుతూ, ట్రైకూన్ కూడలి మూసి వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దాసరి శివ నాగేంద్రం మాట్లాడుతూ, నాదెండ్ల మనోహర్ ను, జనసేన నాయకులను అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సమావేశంలో జనసేన పార్టీ మంగళగిరి యువజన విభాగం సీనియర్ నాయకులు చిట్టెం అవినాష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలోని పెదనందిపాడు గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న వడ్డే ప్రసాద్ ఇంట్లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగి వస్తువులన్నీ ఆహుతయ్యాయి, వద్ధురాలు ఒంటికి నిప్పంటుకుని గాయాలయ్యాయి, వారిని మంగళవారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ తరపున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రావి శివరామకృష్ణ , ఎన్నారై టిడిపి వెంకట్ ఆళ్ళ , నిమ్మగడ్డ గోపీనాథ్ , దివ్వి నాగరాజు , వెలినేని శివయ్య , నూతి శ్రీనివాసరావు, కొల్లా సుబ్బారావు , నిమ్మగడ్డ సత్య నారాయణ, తుమ్మల కనకంబాబు తదితరులు ఉన్నారు.

తపాల ఉద్యోగుల సంఘం సహాయ కార్యదర్శిగా రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

మార్కాపురంలో ఈనెల 10, 11 తేదీల్లో జరిగిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ 'సి' ఆంధ్రప్రదేశ్ సర్కిల్ 40వ రాష్ట్ర మహాసభల్లో గుంటూరు డివిజన్ కార్యదర్శి మెట్ల రామకృష్ణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలు విజయవంతంగా జరిగాయని, పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, తీర్మానాలు ఆమోదించి, అధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు.

స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు అధ్యక్షతన డిఎంఅండ్‌హెచ్ కార్యాలయంలో మంగళవారం గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994పై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలోని వైద్యులు, సిబ్బందికి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ప్రతీ స్కానింగ్ సెంటర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఆన్‌లోనే చేయాలన్నారు. లింగ నిర్ధారణ చేసి చెప్పటం చట్టరీత్యా నేరమని, అలా చెప్పినా, అడిగినా చట్ట రీత్యా శిక్షార్హులని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిని గుర్తించటానికి డెకాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. శిక్షకులు గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చట్టంలోని నిబంధనలను వివరించారు. ఆడపిల్లల సంతతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. స్కానింగ్ సెంటర్ వారు ఏర్పాటు చేయాల్సిన బోర్డులు, నిర్వహించాల్సిన రిజిస్టర్లు, ఫారం ఎఫ్, ఆన్‌లైన్‌లో పూర్తి చేయటం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో డెమో ఎ.జయప్రసాద్, హెచ్‌ఈఈఒ కెపి.చంద్రశేఖర్, డెప్యూటీ డెమో ఎన్.వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేర్ ఇస్మాయిల్, లీగల్ కన్సల్టెంట్ వాణి, డిఇఒ జయశ్రీ పాల్గొన్నారు.

పార్టీల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్

రాజకీయ పార్టీల నుండి అందిన అర్జీలు, ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజక వర్గ ఈఆర్‌ఓ కె.లక్ష్మీ శివజ్యోతి తెలిపారు. కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు మంగళవారం అదనపు కమిషనర్ చాంబర్‌లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్దతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఓలు పరిశీలించాలన్నారు. ఈ నెల 9వ తేదీతో నూతన ఓటు దరఖాస్తు, మార్పులు, చేర్పులకు గడువు ముగిసినందున, 9 వరకు అందిన వివిధ ఫారాలను బిఎల్‌ఓలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, రోజువారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఏఈఆర్‌ఓ బి.శ్రీనివాసరావు, సూపరిండెంట్ పద్మ, టిడిపి నుండి ఓంకార్, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, వైసిపి నుండి జాని బాష, బిజెపి నుండి ఆర్.భాస్కర్రావు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, సిపిఎం నుండి షేక్ ఖాసిం పాల్గొన్నారు.

విద్యుత్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నరసరావుపేట డివిజన్ అధ్యక్షులు ఎం సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు జల్లెడ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన శలవులు 10 ఏళ్ల నుండి పెండింగ్‌లో ఇతర రాయితీలు తక్షణమే విడుదల చేయాలన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో కాంట్రాక్టు విభాగంలో పని చేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 18 న డివిజన్ విద్యుత్ కార్యాలయాల వద్ద చేపట్టనున్న నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో వాచ్‌మెన్‌ను ఫీల్డ్‌లో వాడుకోవటం వలన రాత్రి సమయంలో విధులకు ఆటంకం కలుగుతుందన్నారు. పీస్ రేట్ విధానం రద్దు చేయాలని తెలంగాణ తరహాలో డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికు లందరినీ రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం చేపట్టే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సాయి దుర్గా సింగ్, చల్లపల్లి రాజేష్, పూర్ణచంద్రరావు, పావులూరి ప్రసాద్, తేజ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వివిఐటిలో ఉల్లాసంగా... ఉత్సాహంగా బాలల పండుగ

20 అంశాలు, 61 విభాగాల్లో జరుతున్న పోటీలు

పలు ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో పాల్గొంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి

ప్రయోగశాలను ప్రారంభిస్తున్న మేడపాటి వెంకట్

ప్రపంచ తెలుగు బాలల పండుగ బాలో త్సవ్ విద్యార్థులను ఉర్రూతలూగిస్తోంది. పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరు వేదికగా సాగుతున్న ఉత్సవాల్లో వివిద ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసిన విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలు, వారి సాంస్కృతిక ప్రదర్శనలకు తోడు ప్రత్యేక అతిధులుగా సినీ ప్రముఖులు కూడా పాల్గొంటూ విద్యార్థుల్లో జోష్ నింపుతున్నారు.వివిఐటి అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్ ఛైర్మన్‌గా విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాలోత్సవ్‌లో 20 అంశాలలో పోటీలు, 61 విభాగాలు, 30 వేదికల్లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.

జానపద నృత్యంలో విద్యార్థులు

చిత్రలేఖనం, వక్తృత్వం, తెలుగు పద్యం, సంస్కృత శ్లోకం, శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం, తెలగులోనే మాట్లాడుదాం, వేషధారణ, రచన, అభినయం (ఏకపాత్రాభినయం, ముఖా భినయం), జనరల్ క్విజ్, విశ్లేషణ, మట్టితో బొమ్మలు చేద్దాం, నాటికలు, స్పెల్‌బీ, వాయిద్య సంగీతం, జానపద నృత్యం, కథచెబుతా వింటారా?, లలిత/జానపద గీతాలు, శాస్త్ర సాంకేతిక అంశం(ప్రయోగశాల/ప్రదర్శన శాల) అంశాల్లో పోటీలు సాగుతున్నాయి. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు సబ్ జూనియర్స్‌గా, 5 నుంచి ఏడో తరగతి వరకూ జూనియర్స్‌గా, ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థులు సీనియర్స్ విభాగాల్లో పాల్గొంటున్నారు. డిజిటల్ చిత్రలేఖనం, కథావిశ్లేషణ, కథారచన, జనరల్ క్విజ్‌కు గంట వ్యవధి, వక్తృత్వం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, జానపద నృత్యం, జానపద గీతాలు, ఏకపాత్రాభినయంకు 5 నిమిషాలు, విచిత్ర వేషధారణకు 2 నిముషాలు, జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, ప్రదర్శన శాలకు 10 నిముషాలు, కవితారచన, స్పెల్‌బీ, లేఖారచనకు 30 నిముషాల చొప్పున సమ యాన్ని కేటాయించారు. ఆయా పోటీల్లో పాల్గొనేందుకు ఏ పోటీలో ఎంత మంది విద్యార్థులను అనుమతిం చేంది నిర్వాహకులు ముందుగానే వెల్లడించారు.

రెండో రోజూ అదే జోష్

బాలోత్సవంలో రోండో రోజుకూడా విద్యార్థులు అదే జోష్‌లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో నూతనంగా ప్రవేశపెట్టిన శాస్త్ర సాంకేతిక అంశాల్లో భాగంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి వారి సహకారంతో నిర్వహించిన ప్రయోగశాల పోటీలను ఏపి నాన్ తెలుగు రెసిడెంట్స్ సొసైటీ అధ్యక్షులు మేడపాటి వెంకట్ ప్రారంభించారు. 250 మంది విద్యార్థులు సామాజిక అంశాల కలయికతో రూపొందించిన 60 శాస్త్ర సాంకేతిక ప్రయోగాలు అకట్టుకున్నాయి. దాదాపు 280 పాఠశాలల నుంచి నాలుగు వేల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మంగళవారం సాగిన పోటీల్లో జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే చిన్నారులు ప్రదర్శించిన 54 నాటికలు సందేశాత్మకంగా నిలిచాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలో సృజనాత్మకతకు అద్దం పట్టాయి. లయబద్దంగా సాగిన వాయిద్యాలతో కూడిన సంగీతం వీనుల విందుగా సాగింది. చిన్నారులు మంచిని అలవరచుకోవాలని, చెడుకు దూరంగా ఉండాలని, బుద్ధికి కాపలా అవసరమంటూ రసఝురి మండలి ఆధ్వర్యంలో పొన్నూరు విద్యార్థుల ప్రదర్శన 'కాపలా' నాటిక విద్యార్థులు, అతిదులు, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది.

శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మూకీ ప్రదర్శనకు సిద్ధమైన విద్యార్థులు

డిప్లమా ఇన్ జర్నలిజం ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏపీ ప్రెస్ అకాడమీలు సంయుక్తంగా నిర్వహించిన డిప్లమా ఇన్ జర్నలిజం ఆరు నెలల కోర్సు ఫలితాలను మంగళవారం విసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ విడుదల చేశారు. గత ఆరు నెలలుగా జరుగుతున్న ఈ కోర్సు కు ఆన్లైన్ ద్వారా తరగతులను ప్రెస్ అకాడమీ నిర్వహించగా పరీక్షలు నిర్వహణ, ఫలితాలు వంటి వాటిలో ఏఎన్యూ సహకారం అందించింది. ఈ కోర్సులో 302 మంది ప్రవేశాలు పొందగా వారిలో 228 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 178 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వేగంగా వృద్ధి చెందుతున్న కోర్సులలో జర్నలిజం కోర్సుకు అధిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. అటువంటి జర్నలిజంలో మెండుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని సూచించారు. కార్యక్రమంలో ప్రెస్ ఆకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ బి. కరుణ, పీజీ పరీక్షల కొ ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. సిద్ధయ్య, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి. అనిత, అధ్యాపకులు డాక్టర్ జె .మధుబాబు, డాక్టర్ మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ నిషేదం కరపత్రం విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ పూర్తిగా నిషేదించబడినదని వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం కరపత్రాలను ఆయన విడుదల చేసి ప్రసగించారు. విశ్వవిద్యాలయం బోధన, పరిశోదన లకు ప్రాధాన్యం ఇస్తుందని విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానసికంగా, శారీరకంగా, చేతల ద్వారా, మాటల ద్వారానైన సహచర విద్యార్థులకు ఏదైనా ఇబ్బంది కలిగిస్తే ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు. వర్శిటీ లో ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఏ సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. క్యాంపస్‌తో పాటు వసతి గృహాలలో స్పెషల్ స్క్వాడ్ బృందాలను నియమించామని పేర్కొన్నారు.

విద్యుత్ వాహన రంగానిదే భవిష్యత్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ రమేష్

విద్యుత్ వాహనాల రంగంలో 2030 సంవత్సరం నాటికి 50 మిలియన్ ఉద్యోగాలు సృష్టించబడతాయని ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టీ.రమేష్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగం వారు ఏఐసీటీఈ ఆర్థిక సహకారంతో 'సర్టైన్ ఆస్పెక్ట్స్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ టు అచీవ్ సస్టైనబుల్ ఎనర్జీ' అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టీ.రమేష్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనని పేర్కొన్నారు. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా వలన ఎలక్ట్రిక్ వెహికల్స్ వినియోగం పెరిగిందన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలకు ఎలక్ట్రిక్ వెహికల్స్‌లలో వినియోగించే టెక్నాలజీలపై అనుభవం కలిగిన వారు తక్కువగా ఉండటం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో వినియోగించే టెక్నాలజీల మీద పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలియజేశారు. 2026 సంవత్సరం కల్లా ఇండియన్ ఆటోమొబైల్ రంగం బిజినెస్ 300 యూఎస్ బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిపారు. విదార్యులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్టార్టప్స్‌ను మొదలుపెట్టి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా కూడా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.